
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, జనవరి 7, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సంక్రాంతివేళ 8 వేలకు పైగా స్పెషల్ బస్సులు

సంక్రాంతి సందర్భంగా 8,432 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రకటించిన ఏపీఎస్ ఆర్టీసీహైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాలకు 2,432 ప్రత్యేక బస్సులు ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నామన్న ఆర్టీసీసంక్రాంతి పండుగను స్వగ్రామాల్లో ఘనంగా జరుపుకునే రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) మొత్తం 8,432 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారి సౌకర్యార్థం ఈ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాలకు 2,432 ప్రత్యేక బస్సులు నడపనుండగా, మిగిలిన బస్సులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు నడపనున్నట్లు వెల్లడించింది.

## మదురో దంపతులపై అంతర్జాతీయ కలకలం




- అమెరికా కోర్టులో మదురో దంపతుల హాజరు
- తాము నిర్దోషులమన్న మదురో దంపతుల వాదన
- విచారణ మార్చి నెలకు వాయిదా
- మదురోపై స్విట్జర్లాండ్ కీలక నిర్ణయం
- అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రభావం

2లో

## అబద్ధపు హామీలతో మోసం



- కేసీఆర్ స్థాయికి రేవంత్‌రెడ్డి సరిపోడు
- రాహుల్ లీడర్ కాదు.. స్క్రిప్టు చదివే రీడర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

2లో



2లో

## వెనిజులాలా పీఓకేపై దాడి చేయాలి..

ప్రధాని మోడీకి పీఓకే శరణార్థుల లేఖ..
మదురోలా సలాహుద్దీన్‌ను పట్టుకోవాలని విజ్ఞప్తి..




## ఏ విచారణకైనా రెడీ

- పారిశ్రామికవాడల్లోని భూముల వినియోగ మార్పిడిపై విచారణకు సర్కారు సిద్ధం
- 2014 నుంచి హిల్ట్‌పీ వరకు.. ప్రతిపక్షలు లేఖ రాస్తే చాలు
- ఆ మరుక్షణమే ఏ విచారణ సంస్థతో కావాలంటే ఆ సంస్థతో విచారణ
- శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మేము తెచ్చిన హిల్ట్ పాలసీలో దోపిడీకి ఆస్కారం లేదు
- పారిశ్రామికవాడల నుంచి కాలుష్య పరిశ్రమలను ఎట్టి పరిస్థితుల్లోనూ తరలిస్తాం
- కాలుష్య రహిత నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యమన్న డిప్యూటీ సీఎం
- శాసనసభ నిరవధిక వాయిదా

2లో

# రైతుల సమక్షంలోనే సర్వే జరగాలి

- రీ సర్వేలో అభ్యంతరాలను పరిశీలించండి
- క్షేత్రస్థాయికి వెళ్లి పక్కాగా పర్యవేక్షించండి
- కీలకాంశాలపై రైతులకు స్పష్టత ఇవ్వండి
- రైతు సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం
- వారికి జవాబుదారీగా ఉండాల్సిందే
- రెవెన్యూ అధికారులకు ఆదేశాలు




అమరావతి:"భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సమస్యలు ఎందుకొస్తున్నాయి? ఇందుకు కారణమెవరు? పాసు పుస్తకాల జారీలో కీలకమైన అంశాల్లో తప్పులు రావడమేమిటి? ఇవన్నీ ముందే చూసుకోవాలి కదా!?" అంటూ రెవెన్యూ వర్గాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. జగన్ హయాంలో జరిగిన రీసర్వేలో తప్పుల తడకలు, వాటిని సరిదిద్దకుండానే ఇప్పుడు పాస్ పుస్తకాలు జారీ చేయడం, ఇతర కీలక అంశాలపై 'ఆంధ్రజ్యోతి' ఇటీవల వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి దీనిపై రెవెన్యూ మంత్రి, సీసీఎల్ఏ, ఇతర అధికారులతో ఆకస్మికంగా


- మిగతా 2వ పేజీలో

## సోషల్ మీడియాలో రెచ్చిపోతే ఇక కఠిన చర్యలే



- సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలపై కఠిన చర్యలు
- సద్విమర్శలను స్వాగతిస్తాం, కుట్రపూరిత పోస్టులను సహించబోమన్న లోకేశ్
- మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా
- ఇతర దేశాల చట్టాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచన

2లో



## కవిత రాజీనామాకి ఆమోదం

- కవిత రాజీనామాకు మండలి ఛైర్మన్ ఆమోదం
- ఇటీవల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత
- నిజామాబాద్ లోకల్‌బాడీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కవిత

కల్వకుంట్ల కవిత తన ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా అంశం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.. అయితే.. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె, తన రాజీనామా లేఖను ఇప్పటికే

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనహితం - మనహితం
బుధవారం, జనవరి 7, 2026

# కవిత రాజీనామాకి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

శాసనమండలి చైర్మన్‌కు సమర్పించారు. ఈ నేపథ్యంలో, సోమవారం శాసనమండలి వేదికగా ఆమె చేసిన ప్రసంగం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేత్తించింది. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేసిన నేపథ్యంలో, ఆ పార్టీ తరపున గెలిచిన పదవిలో కొనసాగడం నైతికంగా సరికాదన్న ఉద్దేశంతోనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిజానికి తాను గతేడాది సెప్టెంబర్ లోనే రాజీనామా లేఖను సమర్పించినట్లు గుర్తుచేసిన కవిత, దాన్ని వెంటనే ఆమోదించాలని మండలి చైర్మన్‌ను కోరారు. అయితే, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ నిర్ణయంపై స్పందిస్తూ, భావోద్వేగంతో రాజీనామాలు చేయవద్దని, మరోసారి పునరాలోచించుకోవాలని ఆమెకు సూచించారు. అయినప్పటికీ, తన రాజీనామాకే కట్టుబడి ఉన్నానని కవిత తెలపడం గమనార్హం. అయితే.. తాజాగా మంగళవారం మండలి నిరవధిక వాయిదా పడింది. ఈ క్రమంలోనే కవిత రాజీనామాకు మండలి చైర్మన్ ఆమోదం తెలిపారు. మండలిలో వీడ్కోలు ప్రసంగం ముగించిన అనంతరం ఆమె తన భవిష్యత్తు కార్యాచరణను కూడా ప్రకటించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, తన సొంత సంస్థ 'తెలంగాణ జాగృతి'ని ఒక రాజకీయ వేదికగా మార్చి ప్రజల్లోకి వెళ్తానని వెల్లడించారు. 2028-29 ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# అబద్ధపు హామీలతో మోసం

జనగామ: 'వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతుబంధును రూ.15 వేలకు పెంచుతానన్నారు. కౌలుదారులకు కూడా ఇస్తానన్నారు. ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తానన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఇవన్నీ అబద్ధాలు. అలాంటి హామీలు ఇచ్చి మోసం చేసిన రాహుల్‌గాంధీనే నడిబజారులో ఉరితీయాలి..'అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి_.తారక రామారావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ లీడర్ కాదని, దేశంలో ఏకైక స్క్రిప్టు చదివే రీడర్ అని విమర్శించారు. స్క్రిప్టులో ఏమున్నా చదివేసే అవగాహన లేని నేత అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా? ఊడుతుందా? తెలియని పరిస్థితి ఉందన్నారు. సీఎంకు కూడా మూటలు మోసిన అనుభవం తప్ప మరేమీ లేదని, ఏమీ తెలియదని వ్యాఖ్యానించారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లాలో గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచుల అభినందన సభలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'రాష్ట్రంలో చెక్‌డ్యాంలు పటాకులు పేలినట్లు పేలుతున్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అట్లనే ఉంది. రాష్ట్రంలో పాలిచ్చే బర్రెను కాదనుకుని, వెనకనుంచి తన్నే గేదెను తెచ్చుకున్నామని ప్రజలు మథనపడుతున్నారు. గోదావరి ఎక్కడుందో కూడా రేవంత్‌కు తెలియదు. భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెబుతున్న రేవంత్‌రెడ్డి..రాష్ట్రాన్ని ఎలా నడిపిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతోంది.. ప్రజలకు చేసిన వాగ్దానాలు ఎంతవరకూ నెరవేర్చారో ఒక్కసారి ఆలోచించాలి. ఎనకటి రోజులు తెస్తానన్న రేవంత్, రాబందు కాలం తీసుకువచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన నాయకుడిని (కేసీఆర్)ఉరి తీయాలంటారా?. ఇంటింటికీ నీళ్లు ఇచ్చి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులతో తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టిన కేసీఆర్‌ను ఉరి వేయాలని రేవంత్‌రెడ్డి అనడం చూస్తుంటే ఆయనకు పిచ్చి ముదిరి పాకాన పడిందని అర్థమవుతోంది. ఆ మాటకొస్తే హామీలు ఇచ్చి మోసం చేసిన రాహుల్‌గాంధీనే ఉరి తీయాలి. తన సొంత సెక్యూరిటీని కూడా ప్రజల ముందే కొట్టే ముఖ్యమంత్రి ఎక్కడా దొరకదు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ చెప్పు దూళికి రేవంత్ సరిపోడు. కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కే ఆయన ఆగమాగం అవుతున్నాడు. ఇక అసెంబ్లీలో మాట్లాడితే అక్కడే గుండె ఆగిపోయి సచ్చిపోతారు..'అని కేటీఆర్ విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులాలా పీఓకేపై దాడి చేయాలి..

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పై దాడి చేయాలని ప్రధాని నరేంద్రమోదీకి పీఓకే శరణార్థులు లేఖ రాశారు. ఇటీవల వెనిజులాపై అమెరికా దాడి చేసినట్లే, పీఓకేకు విముక్తి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. పీఓకే నుంచి నిరాశ్రయులైన వ్యక్తులు, పీఓకే ప్రాంతంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్ణయాత్మక, సాహసోపేత దాడిని ప్రారంభించాలని ప్రధానిని కోరారు. పీఓకే శరణార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న జామా ఇంటర్నేషనల్ సంస్థ ప్రధాని మోడీకి ఈ లేఖ రాసింది. పీఓకే ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కూల్చివేసి హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌ను పట్టుకోవడానికి సర్జికల్ స్ట్రైక్ చేయాలని ఆ సంస్థ చైర్మన్ రాజీవ్ చుని అన్నారు. వెనిజులాలో అమెరికా ఆపరేషన్, అధ్యక్షుడు నికోలస్ మదురోను ఉదాహరణగా చూపుతూ, భారత దళాలు సలావుద్దీన్‌ను పట్టుకుని, బంధించి, భారతదేశానికి తీసుకురావాలని తాను కోరుకుంటున్నానని చుని అన్నారు. పీఓకేను ఉగ్రవాదులు, డ్రగ్స్, ఆయుధాలకు లాంచ్ ప్యాడ్స్‌గా ఉపయోగిస్తున్నారని, ఇది భారత భద్రతకు ముప్పుగా ఉందని ఆయన చెప్పారు. అంతర్జాతీయ సమస్యల కన్నా జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పీఓకేను విముక్తి చేసి, దానిని భారత్‌లో కలపాలని లేఖలో కోరారు.

# సోషల్ మీడియాలో రెచ్చిపోతే ఇక కఠిన చర్యలే

సోషల్ మీడియా వేదికగా కుట్రపూరితంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై వచ్చే సద్విమర్శలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే వాక్ స్వాతంత్ర్యం (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) పేరుతో వ్యవస్థీకృతంగా చేసే దుష్ప్రచారాన్ని, ఎదిటి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణ అనే అంశంపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, మహిళలను కించపరిచేలా అసభ్యకర పోస్టులు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ కంటెంట్‌ను అరికట్టాలి. మహిళలపై అవమానకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు. కానీ, కొందరు వీడియోల్లో ఉంటూ ఇక్కడి సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారు.

# మదురో దంపతులపై అంతర్జాతీయ కలకలం

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా మదురో వ్యవహారం అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఆకస్మిక పరిణామాల మధ్య అమెరికా ప్రభుత్వం మదురో దంపతులను సోమవారం న్యూయార్క్‌లోని మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో ప్రవేశపెట్టింది. డ్రగ్ ట్రాఫికింగ్, అక్రమ ఆయుధాల కలిగి ఉన్నారన్న ఆరోపణలపై సాగిన విచారణలో తాము పూర్తిగా నిర్దోషులమని మదురో దంపతులు కోర్టులో స్పష్టం చేశారు. ఈ కేసు ఇప్పటికే అమెరికా-వెనెజువెలా సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చగా, తాజాగా స్విట్జర్లాండ్ తీసుకున్న కీలక నిర్ణయం మరో పెద్ద షాక్‌గా మారింది. అమెరికా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మదురో దంపతులను బ్రూక్లిన్ జైలు నుంచి సోమవారం ఉదయం మన్‌హటన్ ఫెడరల్ కోర్టుకు తరలించారు. ఉదయం 7 గంటల 15 నిమిషాల సమయంలో వారిని తొలుత జైలు నుంచి సమీపంలోని క్రీడా మైదానంలో ఉన్న హెలికాప్టర్ వద్దకు తీసుకువెళ్లారు. అక్కడి నుంచి హెలికాప్టర్ న్యూయార్క్ హార్బర్ మీదుగా మన్‌హటన్ హెలిప్యాడ్‌కు చేరుకుంది. అనంతరం సాయుధ వాహనంలో మదురో దంపతులను కోర్టు ప్రాంగణానికి తరలించారు. నీలం రంగు జైలు దుస్తుల్లో వారు కోర్టులోకి ప్రవేశించడంతో ఈ దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించాయి. వాస్తవానికి మదురో దంపతుల విచారణ మధ్యాహ్నం ప్రారంభమైంది. అంతకుముందు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ సాగింది. విచారణ సమయంలో నికోలస్ మదురో తనను అక్రమంగా బంధించి అమెరికాకు తీసుకొచ్చారని వాదించేందుకు ప్రయత్నించారు. అయితే న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని, కేసులో ఉన్న ఆరోపణలకే పరిమితమై వాదనలు వినిపించాలని సూచించారు. కోర్టు ఆదేశాలతో మదురో తన వాదనను మార్చుకొని, ఆరోపణలను ఖండించడంపైనే దృష్టి పెట్టారు. "నేను నిర్దోషిని. నేను ఎలాంటి తప్పు చేయలేదు. నేను గౌరవప్రదమైన వ్యక్తిని, నా దేశానికి అధ్యక్షుడిని" అని మదురో కోర్టులో స్పష్టం చేశారు. డ్రగ్స్ రవాణాతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన న్యాయమూర్తి ఎదుట స్పష్టంగా చెప్పారు. ఇదే తరహాలో ఆయన భార్య సిలియా మదురో కూడా తాను నిర్దోషినని, ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. మదురో దంపతులు స్పానిష్‌లో వాదనలు వినిపించగా, కోర్టులోని అధికారిక ట్రాన్స్‌లేటర్ వాటిని ఆంగ్లంలోకి అనువదించారు. అయితే మదురో తరపు న్యాయవాదులు మాత్రం, ఆయన ఒక సార్వభౌమ దేశానికి అధ్యక్షుడు కావడంతో అరెస్టు నుంచి రక్షణ (ఇమ్యూనిటీ) వర్తించాల్సి ఉందని వాదిస్తున్నారు. ఈ అంశాన్ని కోర్టులో విస్తృతంగా లేవనెత్తనున్నట్లు వారు తెలిపారు. మరోవైపు, విచారణ సమయంలో కోర్టు సమీపంలో కొంతమంది అమెరికా వ్యతిరేక కార్యకర్తలు ఆందోళనకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా, మదురోకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్విట్జర్లాండ్ ప్రభుత్వం సోమవారం కీలక నిర్ణయం తీసుకుని, మదురోకు మరియు ఆయనకు సన్నిహితులకు సంబంధించిన స్విస్ ఆధారిత ఆస్తులన్నింటినీ తక్షణమే ఫ్రీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని స్విస్ ఫెడరల్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ (ఆ) వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేసింది. మదురోకు లేదా ఆయనతో సంబంధం ఉన్న వ్యక్తులకు స్విట్జర్లాండ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాలు, ఆస్తులు అన్నింటినీ నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయాన్ని మరింత వివరంగా తెలియజేస్తూ స్విస్ ప్రభుత్వం ఒక అధికారిక ప్రెస్ రిలీజ్‌ను కూడా విడుదల చేసింది. జనవరి 5, 2026 (స్థానిక కాలమానం ప్రకారం)న స్విస్ ఫెడరల్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొంది. మదురోతో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్న వ్యక్తులు స్విట్జర్లాండ్‌లో కలిగి ఉన్న ఆస్తులు దేశం వెలుపలికి తరలిపోకుండా నిరోధించడమే ఈ చర్య యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపింది. భవిష్యత్తులో న్యాయ ప్రక్రియల ద్వారా ఈ ఆస్తులు అక్రమంగా సంపాదించబడ్డవని తేలితే, వాటిని వెనెజువెలా ప్రజల సంక్షేమానికి ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామని కూడా వెల్లడించింది. అయితే ఈ ఆస్తుల ఫ్రీజ్ నిర్ణయం ప్రస్తుత వెనెజువెలా ప్రభుత్వ సభ్యులకు వర్తించదని స్విస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2018 నుంచే వెనెజువెలాపై అమల్లో ఉన్న ఆంక్షలకు ఇది అదనమని పేర్కొంది.

# రైతుల సమక్షంలోనే సర్వే జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... రీసర్వేలో లోపాలు, రైతులెదుర్కొంటున్న సమస్యలు, పాస్ పుస్తకాల ముద్రణలో నెలకొన్న అంశాలపై ఆయన అసంతృప్తి, అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. 'అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అద్భుతంగా చేస్తున్నాం' అని చెబుతున్నా మౌలిక అంశాల్లో సమస్యలెందుకు కొనసాగుతున్నాయని ప్రశ్నించారు. రీ సర్వేలో లోపాలు, పాస్ పుస్తకాల్లో తప్పులపై రైతుల్లో నెలకొన్న సందేహాలు, సమస్యలకు రెవెన్యూశాఖ కార్యాచరణతో కూడిన స్పష్టత ఇవ్వాలని సీఎం ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం కురుకూరు, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం చిన్నదంలో జరిగిన రీసర్వేలో వచ్చిన తప్పులు, రైతుల ఆందోళనలను వివరిస్తూ 'మళ్లీ అవే తప్పులు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' వార్తను ప్రచురించింది. పాస్ పుస్తకాల్లో తప్పులు, సీఎం సొంత జిల్లాల్లోనే రైతులు ఎదుర్కొంటున్న చిక్కులపై 'పాస్‌కాని పుస్తకాలు' శీర్షికతో మరో వార్తను ప్రచురించింది. రైతుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది. మంగళవారం నిర్వహించిన సమీక్షలో చంద్రబాబు ఈ అంశాలపైనే దృష్టి సారించారు. "మీరు చెబుతున్న దాని ప్రకారం, మీ నివేదికల ప్రకారం... అంతా పక్కాగా రైతుల సమక్షంలోనే రీసర్వే జరుగుతుంటే తప్పులు ఎందుకు వస్తున్నాయి? రైతులకు నోటీసులు ఇచ్చే సర్వే చేస్తున్నారా? సర్వేలో రైతులను భాగస్వాములను చేస్తున్నారా?" అని సీఎం ప్రశ్నించారు. సర్వే సరిహద్దుల చట్టం ప్రకారం వ్యవహరిస్తున్నామని, రైతుల సమక్షంలోనే కొలతలు వేస్తున్నామని అధికారులు నివేదించారు. అదే నిజమైతే రైతులు ఎందుకు ఆందోళనగా ఉన్నారని సీఎం ప్రశ్నించారు. "క్షేత్రస్థాయి తనిఖీలు చేశారా? రైతులతో మాట్లాడుతున్నారా?" అని ఆరా తీసినట్లు సమాచారం. సర్వే ముగిసిన తర్వాత రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించాలని ఆదేశించారు. రైతుల విన్నపాలు కచ్చితంగా పరిశీలన చేయాలని... కోర్టు కేసులు, కుటుంబ తగాదాలున్నవి మినహా చట్ట పరిధిలో ఉన్న ప్రతి సమస్యనూ పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాలకు వెళ్లి స్వీయపరిశీలన చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి పర్యవేక్షణ చేయాలన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేయడానికి కొత్తగా రాజముద్రతో రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకాల్లో తప్పులు ఎందుకు వచ్చాయని సీఎం ప్రశ్నించారు. "ఈ తప్పులకు కారణాలు ఏమిటి? రైతుల పేర్లు, ఫొటోలు, ఇతర వివరాలు ఎందుకు తప్పుగా వచ్చాయి? ముద్రణకు ముందే రైతుల డేటాను పునఃపరిశీలించలేదా? గ్రామ సభలు నిర్వహించలేదా?" అని సీఎం ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జోక్యం చేసుకొని, గత జూన్ డేటా ఆధారంగా పాసుపుస్తకాల ముద్రణ జరిగిందని వివరించారు. వీటిని గత ఆగస్టులోనే ఇద్దామనుకున్నామని, కానీ, జాప్యంవల్ల ఈ సమస్యలు వచ్చాయని వివరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డులను తాజాపరిచిన తర్వాతే కొత్త పాస్‌పుస్తకాలు అందించాలని సీఎం ఆదేశించారు. "ప్రభుత్వం ఇచ్చే పాస్‌పుస్తకాల ద్వారా రైతుల్లో నమ్మకం, భరోసా పెరగాలి. భూ రికార్డుల్లో గతంలో జరిగిన తప్పులను సరిదిద్ది ఇవ్వాలి. కొత్త పాస్‌పుస్తకాలు ముద్రించే ముందుగానే గ్రామసభల్లో ఆయా రైతుల నుంచి నిర్ధారణ చేసుకోవాలి. ఆ తర్వాతే ముద్రించాలి. రికార్డులను తారుమారు చేయడానికి ఆస్కారం లేకుండా తీర్చిదిద్దాం. ఎవరైనా ట్యాంపర్ చేయాలని ప్రయత్నించినా దొరికిపోతారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుందో రైతులకు వివరంగా చెప్పాలి. రికార్డుల్లో చేసే మార్పులకు రైతులకు ముందుగా సమాచారం ఇవ్వాలి. నోటీసులు ఇవ్వాలి" అని సీఎం ఆదేశించారు. రైతులు, భూ యజమానుల సమస్యల పరిష్కారంలో జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. "ఇది రైతు సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వం. రీ సర్వే, పాసుపుస్తకాల జారీలో రైతుల సంతృప్తిస్థాయి ఎంత ఎక్కువగా ఉంటుందన్నదే కీలకం. దానికి అనుగుణంగానే మీరూ పని చేయాలి" అని తేల్చి చెప్పారు.

# ఏ విచారణకైనా రెడీ

హైదరాబాద్: 2014 నుంచి, ఇటీవల తమ ప్రభుత్వం తెచ్చిన హిల్ట్‌పీ తో పాటు ఇప్పటివరకు జరిగిన పారిశ్రామికవాడల్లోని భూముల వినియోగ మార్పిడిపై ఏ విచారణను ఆదేశించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రతిపక్షలు అడ్డగోలుగా చేస్తున్న ఆరోపణలను కట్టబెడితే ఉంటే.. ఆ మేరకు లేఖ రాసిన మరుక్షణం ఏ విచారణ సంస్థతో కావాలంటే ఆ సంస్థతో విచారణ చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మంగళవారం శాసనసభలో హైదరాబాద్ పారిశ్రామిక భూముల మార్పిడి (హిల్ట్) విధానం (పీ), తెలంగాణ రైజింగ్‌@2047పై లఘు చర్చ సందర్భంగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలకు భట్టి జవాబిచ్చారు. హిల్ట్ పీతో రూ.10,776 కోట్ల ఆదాయం: 'ప్రతిపక్షం కడుపులో విషం పెట్టుకుని రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని పట్టించుకోకుండా తమ రాజకీయం కోసం రాజకీయాలు చేయడాన్ని మానుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం లీజు భూములను ఫ్రీహోల్డ్ చేసింది. తమకు కావాల్సిన వాళ్లకు పారిశ్రామిక భూములను వినియోగ మార్పిడి చేసింది. సిరీస్, గల్ఫ్ ఆయిల్ పరిశ్రమలకు భూ వినియోగ మార్పిడి చేసిన అంశాన్ని హిల్ట్ పాలసీతో పోల్చినప్పుడు రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.4,076 కోట్ల నష్టం వాటిల్లింది. హిల్ట్ పీ కింద కాంగ్రెస్ ప్రభుత్వం.. 80 అడుగుల లోపు రహదారి ఉన్న భూములకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ (ఎస్ఆర్‌వో) ధరలో 30 శాతం, 80 అడుగులు కంటే ఎక్కువ వెడల్పుతో రహదారి ఉన్నచోట ఎస్ఆర్‌వో ధరలో 50 శాతం చెల్లించేలా నిర్ణయం తీసుకుంది. ఈ భూములపై ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదు. కేవలం భూ వినియోగ మార్పిడి చేస్తున్నందుకు ఈ ఫీజులు వసూలు చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న భూ వినియోగ మార్పిడి ధరల ప్రకారం అయితే కేవలం రూ.574 కోట్ల ఆదాయం మాత్రమే రాష్ట్రానికి లభిస్తుంది. అదే హిల్ట్ పీ కింద దాదాపు 4,780 ఎకరాల భూములకు భూ వినియోగ మార్పిడికి అవకాశం కల్పించడం ద్వారా దాదాపు రూ.10,776 కోట్ల ఆదాయం లభిస్తుంది..' అని డిప్యూటీ సీఎం తెలిపారు. 'హిల్ట్ పాలసీ రాగానే ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఓ నాయకుడు ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్రంలోని భూములన్నింటినీ అమ్మేస్తూ రూ.5 లక్షల కోట్ల స్కామ్‌కు తెరలేపారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలు విస్మరించి, బట్ట కాల్చి మీద వేసి తుడుచుకోమంటున్నారు. వారు రాష్ట్ర ప్రజా ప్రయోజనాల కంటే.. సొంత ప్రయోజనాల కోసం ఎక్కువగా పాకులాడుతున్నారు. హిల్ట్ పీ వల్ల రాష్ట్రానికి ఆదాయం లభిస్తుంటే.. గతంలో వారు చేసిన నిర్ణయాలతో భారీ నష్టం జరిగింది. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో పోలిస్తే హిల్ట్ పీ అత్యుత్తమమైనది. పారదర్శకమైనది. ఆదాయం సమకూరుతుంది. వారు ఆజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేట పారిశ్రామిక వాడల్లో ప్రభుత్వ భూములు లీజులో ఉంటే...వాటిని వేలానికి పెట్టకుండా ఇష్టానుసారం ఇచ్చేశారు.

# తమిళనాడులో ఎన్డీఏకు సంక్లిష్ట పరిస్థితి

తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే కూటమి భవితవ్యం అనిశ్చితిలో పడుతున్నట్లు రాజకీయ పరిణామాలు సూచిస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం విశ్వాసం వ్యక్తం చేయగా, మరుసటిరోజే అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి కే. పళనిస్వామి తమ పార్టీ సొంత మెజార్టీతోనే అధికారంలోకి వస్తుందని ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ భిన్న ప్రకటనలు ఎన్డీయేలో అంతర్గత భేదాభిప్రాయాలు పెరిగినట్టుగా కనిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాల నిమిత్తం అమిత్ షా రెండు రోజుల పర్యటనకు తమిళనాడుకు వచ్చారు. ఈ సందర్భంగా పుదుకొట్టాయిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ నేతృత్వంలో 'తమిళగమ్ తల్లై నిమిర తమిళియన్ పయనం' యాత్రను ప్రారంభించారు. ఈ సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, అన్నాడీఎంకేతో సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. అయితే, రాష్ట్రానికి వచ్చిన అమిత్ షాను పళనిస్వామి కలుసుకోకపోవడం, ముందుగా నిర్ణయించుకున్న అపాయింట్‌మెంట్లు ఉన్నాయంటూ దూరంగా ఉండటం రాజకీయంగా కీలక సంకేతంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఎన్డీయే విస్తరణ ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. గతంలో కూటమిలో భాగస్వాములైన డాక్టర్ ఎస్. రాందాస్ నేతృత్వంలోని పీఎంకే, దివంగత విజయకాంత్ పార్టీ డీఎండీకే ఇప్పటికీ తమ నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించలేదు. ఈ పరిస్థితుల్లో అమిత్ షా-పళనిస్వామి మధ్య ప్రత్యక్ష భేటీ జరగకపోవడం ఎన్డీయేలో లుకలుకలను బయటపెట్టినట్లుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, పళనిస్వామి సన్నిహితుడు, అన్నాడీఎంకేలో కీలక నేతగా భావించే మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి మాత్రం తిరుచిరాపల్లిలో అమిత్ షాను రెండు సార్లు కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికల్లో డీఎంకేను ఓడించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నప్పటికీ, ప్రధానంగా సీట్ల సర్దుబాటు అంశంపైనే చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వేలుమణి-అమిత్ షా భేటీని ఎన్డీయే భవిష్యత్తుకు కీలకంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో కనీసం 170 స్థానాల్లో పోటీ చేయాలని అన్నాడీఎంకే భావిస్తోంది. అలా చేస్తే సొంత మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చన్నది పళనిస్వామి వాదన. ఇదే విషయాన్ని గతంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు కూడా ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. అన్నాడీఎంకే 170 సీట్లలో పోటీ చేస్తే, మిగిలిన 64 సీట్లను మాత్రమే ఎన్డీయే భాగస్వాములకు కేటాయించేందుకు సిద్ధమని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలన్న బీజేపీ డిమాండ్‌కు పళనిస్వామి అంగీకరించే ప్రసక్తే లేదని అన్నాడీఎంకే మాజీ మంత్రి ఒకరు వ్యాఖ్యానించినట్లు 'ది వీక్' పేర్కొంది. మరోవైపు, బీజేపీ వ్యూహం తిరుగుబాటు నేతలు ఓ. పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్‌లను సభకు తీసుకురావడమేనన్న ప్రచారం కూడా ఉంది. అయితే, ఈ ఇద్దరూ పళనిస్వామి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే ఎన్డీయే నుంచి బయటకు వచ్చారు.





# రాష్ట్రపతి నిలయంలో తన పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన శాస్త్రీయ గాయని మాళవిక ఆనంద్

హైదరాబాద్, జనవరి 06: కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సమన్వయంతో రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉద్యాన ఉత్సవ వేడుకల్లో బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన ప్రముఖ శాస్త్రీయ గాయని మాళవిక ఆనంద్ తన మధురమైన గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. మాళవిక ఆనంద్ తెలుగు, హిందీ మరియు అనేక ఇతర భాషలలో పాటలు ఆలపించి తన సంగీత నైపుణ్యాన్ని ప్రదర్శించి, సభికుల నుండి విస్తృత ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా బొల్లారం లోని రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజనీ ప్రియ, మాళవికను ఆమె అద్భుత ప్రదర్శనకు అభినందించి సత్కరించారు. తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, రాష్ట్రపతి నిలయంలో శాస్త్రీయ సంగీత కచేరీ ఇచ్చే అవకాశం లభించడం తనంతో గర్వకారణం మరియు అదృష్టమని మాళవిక అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంగీత కచేరీలు ప్రదర్శించి, దేశానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి మరింత గుర్తింపు తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు. తన సంగీత ప్రస్థానంలో ప్రోత్సహించి, మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేక్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 10న జరిగే ఉద్యమకారుల మహాసభలు జయప్రదం చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పిలుపు

కుత్బుల్లాపూర్ జనవరి 6(వాయిస్ టుడే): 10 న జరిగే ఉద్యమకారుల సభను జయప్రదం చేయాలని కోరుతూ నేడు జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద సభ గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఎంతోమంది ఉద్యమించగా ఏర్పడేదే స్వరాష్ట్రం ఉద్యమా పార్టీ అని చెప్పుకొని 10 ఏళ్లు పరిపాలించిన ఉద్యమకారులను విస్మరించింది నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఇకనైనా మేల్కొని ఉద్యమకారులకు తగు న్యాయం చేసి సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సూర్యాపేటకు వేలాదిగా తరలి వచి సభలు జయప్రదం చేయాలని ఉద్యమ కారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్,సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకయ్య, ఉద్యమకారులు వెంకటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షలు గణేష్,జర్నలిస్ట్ నాయకులు డేప్పు రామస్వామి, తోండా వెంకట్, రాములు,హరినాథ్ రావు,రజిత,రాజు,అంజి,కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ జనవరి 6(వాయిస్ టుడే): నూతన సంవత్సర సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మైనారిటీ నాయకులు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు..




కుత్బుల్లాపూర్ జనవరి 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షలు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... పుట్టిన రోజు పర్వదిన సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు శాలువాలు కప్పి, పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు జన్మదిన వేడుకలు



హైదరాబాద్; జనవరి 06;( వాయిస్ టూ డే): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు బిజెపి నాయకులు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ ఆధ్వర్యంలో డాక్టర్ గౌతం రావు జన్మదినశీ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంబర్పేట్ పటేల్ నగర్,నరేందర్ నగర్ లో ఆశా వర్కర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిక్షపతి, చంద్రం,సరోజిని,జ్యోతి,శోభ, శ్రీనివాస్ యాదవ్, అంజయ్య, రవి,ప్రదీప్,మురళి చారి, శ్రీనివాస్, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# శబ్ద కాలుష్య నిబంధనలు పాటించాలి

**పెద్ద సంఖ్యలో హాజరయ్యే కార్యక్రమాలకు ముందుగా పిఎస్ లో సమచారం ఇవ్వాలి.**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**

**మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్. గోవింద రెడ్డి.**




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 06 : మంగళవారం నాడు సాయంత్రం 05:00 గంటలకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫంక్షన్ హాల్స్, బ్యాంక్వెట్ హాల్స్ మరియు డీజే సౌండ్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించడమైనది.ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు శబ్ద కాలుష్య నియంత్రణ అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించడమే, ఈ సందర్భంగా హాల్ నిర్వాహకులకు హాల్ ప్రాంగణంలో సక్రమమైన ఎంట్రీ మరియు ఎగ్జిట్ మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తద్వారా ట్రాఫిక్ సమస్యలు మరియు గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించడమైనది.

అదేవిధంగా, రాత్రి 10:00 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే సౌండ్ లేదా అధిక శబ్దం ఉండకూడదని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించడమైనది. ఏదైనా మీటింగ్, ఫంక్షన్ లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే ముందుగానే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే పోలీస్ అనుమతులు పొందాలని నిర్వాహకులకు తెలియజేయడమైనది.అలాగే, భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్ _మెరాల వినియోగానికి ముందుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా డ్రోన్ _మెరాలను ఉపయోగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించడమైనది.ఈ సమావేశంలో ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం మరియు చట్ట నిబంధనల అమలు విషయంలో హాల్ నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరడమైనది. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసౌకర్యాలు లేదా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు.



## రోడ్డు కబ్జా గురైతున్న ప్రాంతాన్ని సందర్శించిన హైడ్రా అధికారి సైదులు

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 06 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సాయి నగర్ కాలనీసర్వే నెంబర్ 29,30 లో గత 30 సంవత్సరాలుగా ఉన్న రోడ్డు కబ్జా కు గురవుతుందని కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు మంగళవారం హైడ్రా అధికారులను సంప్రదించగా హైడ్రా అధికారి సీఐ సైదులు మరియు వారి సిబ్బంది రోడ్డు కబ్జా కు గురవుతున్న ప్రాంతానికి విచ్చేసి పరిశీలించారు ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఒకటో డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మహ్మద్ మజార్, బర్ల నాగరాజు మరియు కాలనీవాసులు గౌడిశాల సోమయ్య, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్,వెంకట్ రెడ్డి, తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

### ఆహ్వానించిన ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 06 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ఉ9 మేడిపల్లి డివిజన్ మరియు 10 పీర్జాదిగూడ డివిజన్ ప్రజల కోసం ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ ముగ్గుల పోటీలు పీర్జాదిగూడలోని హరిణి మెన్షన్ ముందు ఉన్న హైటెన్షన్ వైర్‌ల రోడ్డుపై ఆదివారం, 11-01-2026 రోజున ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ ముగ్గుల పోటీలను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మనవి అని తెలిపారు.

## కార్మిక నగర్ కార్పొరేటర్‌గా నన్ను గుర్తించండి: మహమ్మద్ ఇక్బాల్



జూబ్లీహిల్స్ 6 జనవరి( వాయిస్ టుడే) శ్రీరామ నగర్ లో అందరికీ పరిచయస్తుడైన మొహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ 2003 నుండి స్థానిక సమస్యలపై నాయకులతో చర్చించి అనేకమందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇప్పించడం మరియు పెన్షన్లు ఇప్పించడం పేదవారికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించిన నాయకుడిగా నాకు గుర్తింపు ఉందని నా రాజకీయ జీవితాన్ని పరిశీలించి నూతనంగా ఏర్పడిన కార్మిక నగర్ డివిజన్ కార్పొరేటర్ గా వచ్చే ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని మరియు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్.. మైనార్టీ మినిస్టర్ అజారుద్దీన్. ను కోరుతున్నాను.. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 5 సంవత్సరాల క్రితం రహేమత్ నగర్ కార్పొరేటర్ ఎం. ఏ షఫీతో కలిసి రహేమత్ డివిజన్ అధ్యక్షుడిగా పనిచేసి ప్రజా సేవలు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పెన్షన్లు అనేకమందికి ఇప్పించానని తెలిపారు.. రహేమత్ నగర్ డివిజన్ లో ప్రతి ఒక్క ఓటర్లు నన్ను గుర్తిస్తారు.. కార్మిక నగర్ డివిజన్ కు నన్ను కార్పొరేటర్ గా అవకాశం కలిపించి పోటీ చేయుటకు మద్దతు ఇవ్వాలని కోరారు.



## గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 273 డివిజన్ నిజాంపేట్ డివిజన్ పరిధిలోని వెంకట సాయి హెూమ్ లో అభివృద్ధి పనులపై కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం కాలనీ వాసుల ఆహ్వానం మేరకు గణపతి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొని, అభివృద్ధి పనులకు తగిన చర్యలు తీసుకుంటా తెలియజేసారు ఈ కార్యక్రమం లో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు కోలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, సిద్దనోల సంజీవ్ రెడ్డి,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతి రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ జనవరి 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ 129 డివిజన్ మరియు నిజాంపేట్ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా మాజీ టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ అధ్యక్షులు మారి సంతోష్, సురేందర్ రెడ్డి, ఎస్ వెంకటేష్, బి సాయికుమార్, గిరి , కుంచపు రమ, అన్నపూర్ణ, ఈశ్వరి, శోభ, రాధిక, జ్యోతి, భారతి , హసీనా పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 7 జనవరి 2026



## నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌కు పాలక కమిటీ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజు...

సికింద్రాబాద్ జనవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కి పాలక కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు మాజీ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారి, అడ్వకేట్ సి ఎల్ ఎన్ గాంధీ, అధ్యక్షులు దేవరకొండ నాగరాజు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ. సెల్యూన్స్ కి విద్యుత్ బిల్లు 250 యూనిట్ల లోపు 0 బిల్లు అమలు చేయాలన్నారు. ఆ పైన వాడిన యూనిట్ కి ఎంత అయితే అంత బిల్లు ఇవ్వాలని కోరారు. నాయి బ్రాహ్మణ ఆత్మగౌరభవనం నిర్మాణం పూర్తి చేసి నిర్వహణ కమిటీ వేసి అప్పగించాలని దేవాలయ పాలకమండలిలో ఒక నాయి బ్రాహ్మణుడిని సభ్యుడిగా తీసుకోవాలన్నారు. కులం పేరుతో దూషించిన వారిపై చర్యలకు జీవో ఇవ్వాలని కోరారు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కి పాలక కమిటీ ని ఏర్పాటు చేసి ఒక నామినేటెడ్ ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు చౌర వృత్తిలోకి ఇతరుల ప్రవేశాన్ని అరికట్టి వార్షిక బడ్జెట్లో 1000 కోట్ల కేటాయించాలన్నారు. 50 సంవత్సరాల నిండిన నాయి బ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి కొట్టాల యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడాకారుల సమస్యలను పరిష్కరించాలి

### అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు అమరారపు సైదులు...



సికింద్రాబాద్, జనవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): దివ్యాంగ క్రీడాకారుల సమస్యలను పరిష్కరించాలనీ, జీవో నెంబర్ 74 ప్రకారం దివ్యాంగ క్రీడాకారుల(పారా స్పోర్ట్స్ పాలసీ) రెండు శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు అమరారపు సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్నటువంటి గ్రూప్స్ -1,2,3,4, ఇతర వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో నేటి వరకు కూడా 74 జీవో ప్రకారం 2 శాతం రిజర్వేషన్లు దివ్యంగా క్రీడా పాలసీ (పారా స్పోర్ట్స్) అమల్లో లేకపోవడం వలన వికలాంగ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి లలో రాణించి కూడా సరైన అవకాశాలు లేకపోవడం వలన విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక రంగాలలో చాలా నష్ట పోతున్నామునీ ఆవేదన వ్యక్తం చేశారు.గత 2023 సంవత్సరంలో హైకోర్టు నుండి 74 జీవో ప్రకారము స్పోర్ట్స్ కోటాలో 2 శాతం రిజర్వేషన్ లో పారా స్పోర్ట్స్ ను కూడా స్పోర్ట్స్ కోటాలో చేర్చి అమలు చేయాలని స్టే ఆర్డర్ వచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ 2025ని ప్రవేశపెట్టి సుమారు ఏడు నెలలు గడుస్తున్న కార్యరూపం దాల్చకపోవడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ నోటిఫికేషన్ లో దివ్యంగా క్రీడాకారులు నష్టపోయారానీ అంతర్జాతీయ పారా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన దివ్యంగా క్రీడాకారులకు వెంటనే న్యాయం చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీగా అలివేలి రాజు



సికింద్రాబాద్, జనవరి 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అలివేలి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఏబీవీపీ 44 వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజు ను రెండవ సారి స్టేట్ జాయింట్ సెక్రటరీ గా నియమించారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీ గా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థినితో ప్రిన్సిపల్ అసభ్య ప్రవర్తన.. పోక్సో కేసు

షాపూర్‌నగర్: విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ప్రిన్సిపల్‌పై పోక్సోకేసు నమోదైన ఘటన జగద్గిరిగుట్ట ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై సత్యం తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రగిరినగర్‌లో ఉంటున్న తాతా విజయ్‌కుమార్(53) అనుమతి తీసుకోకుండా పదేళ్లుగా స్థానికంగా నిస్సీ స్వాతి విద్యానికేతన్ పేరుతో ప్రైవేటు పాఠశాల నిర్వహిస్తున్నాడు. రెండేళ్ల క్రితం అధికారులు పాఠశాలను సీజ్ చేసినా పదోతరగతి విద్యార్థులకు ట్యూషన్ అని చెప్పి తిరిగి స్కూల్ నడిపిస్తున్నాడు. కొంత కాలంగా ఆయన పదోతరగతి విద్యార్థినిని ప్రత్యేక తరగతులు అని చెప్పి ఉదయం 5 గంటలకు తన నివాసానికి పిలిపించుకుని ఇంట్లో పనులు చేయించుకుంటున్నాడు. దాంతోపాటు సిగరెట్లు తెప్పించడం, శరీరాన్ని తాకుతూ ముద్దులు పెట్టాలని అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. నెల రోజులుగా బాలిక ముభావంగా ఉండటాన్ని గమనించిన తల్లిదండ్రులు ప్రశ్నించగా జరిగిన విషయం చెప్పింది. దీంతో వారు, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లి సామగ్రి ధ్వంసం చేశారు. విజయ్‌కుమార్‌ను చితకబాదడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న సీఐ వెంకటేష్, ఎస్సై సత్యం సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని అదుపుచేశారు. విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసి చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎంఈవో జెమిని కుమారి పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. పూర్తి వివరాలను డీఈవోకు తెలియజేసి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని రిపోర్టు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు సమాజసేవకు దోహదం చేస్తాయి






### సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్

హైదరాబాద్, జనవరి 06: ఉచిత వైద్య శిబిరాలు, సమాజ సేవకు ఎంతగానో దోహదం చేస్తాయని సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ పేర్కొన్నారు. బేగంబజార్ లోని సనాతన ధర్మశాల ఆవరణంలో సత్య సుందర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ ఠాకూర్ గోపాల్ సింగ్ నేతృత్వంలో మెడిసిటీ ఆసుపత్రి సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వైద్య శిబిరం ముగింపు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి పేదవానికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా వైద్య శిబిరాలను నిర్వహించుకుంటూ ముందుకు వెళ్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రెండు రోజుల నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు, మొత్తం రోజు 2,000, మందికి పైగా, రోగులకు చికిత్సలు, అవసరమైన వారికి, మందులను ఉచితంగా అందజేశామన్నారు, ఈ వైద్య శిబిరానికి గోషామయిల్ నియోజకవర్గ నుండే గాక జియాగూడ, పటాన్ చెరువు, పాతబస్తీ, దళిత ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున రోగులు తరలివచ్చారు. ఈసారి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్స్ స్కానింగ్, పెట్ స్కానింగ్, నిర్వహించామన్నారు, ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఆసుపత్రి సీఈవో ఈనీష్, రాజ్ పురోహిత్, సత్య సుందర్ హెల్పింగ్ అండ్ ఫౌండేషన్, ప్రతినిధులు, ఇందర్ పాల్ సింగ్, సందీప్ సింగ్, ఆకాష్ సింగ్, విశాల్ సింగ్, కుశాల్ సింగ్, తివారి సింగ్, సురేష్, మహేష్ గౌడ్, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## సంక్రాంతి అనంతరం అందుబాటులోకి నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు

**శాశ్వత భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్..**

పటాన్చెరు : సంక్రాంతి పర్వదినం అనంతరం పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయనున్న పాత తహసిల్దార్ కార్యాలయాన్ని ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి తో కలసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. శాశ్వత భవనం నిర్మించే వరకు తాత్కాలికంగా ఈ భవనంలోనే కార్యాలయం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు సమకూరుస్తున్నామని తెలిపారు. శాశ్వత భవనం ఏర్పాటు కోసం అతి త్వరలో భూ కేటాయింపులు జరగనున్నాయని తెలిపారు. స్థల పరిశీలనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణంలో శాశ్వత భవనం నిర్మిస్తామని తెలిపారు. జనవరి 20వ తేదీ లోపు కార్యాలయం సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సబ్ రిజిస్ట్రార్ సురేందర్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫ్రా కంపెనీ అధినేత అందె శ్రీరామ మూర్తి నియామకం

### కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ తరపున గజ పూలమాలతో సత్కారం



కూకట్ పల్లి; జనవరి 6(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ కమిటీ గా నియమితులైన పుణ్యభూమి ఇన్ఫ్రా కంపెనీ అధినేత అందె శ్రీరామ మూర్తికి కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ తరపున గజ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోతే పల్లి భరత్ కుమార్, రంగమోహన్, సుబ్బారావు, తుమ్మల మోహన్ కుమార్, చందు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

### రూ.2,78,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిదిని అందజేసిన బండి రమేష్




కూకట్‌పల్లి, జనవరి 6(వాయిస్ టుడే) ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోగల పలు డివిజన్లో అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేదలు ఆర్థిక స్థోమత లేక కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా రూ. 2,78,000 వేల రూపాయలు మంజూరయ్యాయి. కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన యు.సాయమ్మ తండ్రి ఉప్పరి పోశెట్టి కి 60,000/-రూపాయలు, ఈశ్వరమ్మ భూపతి భర్త భూపతి బాలకృష్ణయ్య కి 60,000, అల్లాపూర్ డివిజన్ కి చెందిన అనంత్ రెడ్డి తండ్రి రామిరెడ్డి కి 60,000, మూసాపేట్ డివిజన్ కి చెందిన మీడియా మిత్రురాలు సుజాత తండ్రి వెంకటేశ్వర్ కి 38,000, ఫతేనగర్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్ తండ్రి అబ్బాస్ బీ 60,000 రూపాయల చెక్కులు మంజూరైనది. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విటల్ రెడ్డి, వరాహల స్వామి, నరసింహ యాదవ్, తిరుపతయ్య, సోను, అస్లాం, రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల ఎక్స్ రోడ్ అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి, నూతన సంవత్సర వేడుకలు ఉ స్పోర్ట్స్ మీట్



మల్యాల ఎక్స్ రోడ్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు, నూతన సంవత్సర వేడుకలు మరియు స్పోర్ట్స్ మీట్‌ను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ దేశవ్యాప్తంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల మధ్య సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం గొప్ప ఆనవాయితి అని అన్నారు. సంక్రాంతి పల్లె సంస్కృతి, రైతుల ప్రాముఖ్యతను ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు ఈ పండుగను విశిష్టంగా జరుపుకుంటారని, ముగ్గులు, పిండివంటలు, పేదలకు పంచే సంప్రదాయం మానవీయ విలువలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గౌరీ దేవి వ్రతం ద్వారా మాంగల్యం, అష్టైశ్వర్యాలు లభిస్తాయని విశ్వాసం ఉందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రాంగణాన్ని పల్లె వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. భోగి, నోములు, భోగి పళ్ళు, మంగళ గౌరీ వ్రతం వంటి ప్రధాన ఘట్టాలను ఉత్సాహంగా నిర్వహించి పండుగ విశిష్టతను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలి

**-బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్రావు...**

**-జాతీయ స్థాయి క్రికెట్ చాంపియన్షిప్లో ప్రతిభ చాటిన విద్యార్థులు**



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 06 :క్రీడాకారులు అంతర్జాతీయ వేదిక పై రాణించి దేశానికి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ లయన్ ఎన్.వెంకటేశ్వర్రావు అన్నారు. ఇటీవల తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన అండర్-×× జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియ న్ షిప్ ను టైటిల్ ను తెలంగాణ జట్టు గెలుచుకుంది.

తెలంగాణ జట్టులో నగరంలోని రంగశాయిపేటలో గల బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆట లో పాల్గొని రాణించటంతో పాట జట్టును ఛాంపియన్ షిప్ ను అందించటంలో కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేసి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు విద్యార్థుల ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాలలో 9వ తరగతికి చెందిన వి. దినేష్, జి.మనోజ్ నాయక్, ఇ. రుత్విక్,_.అభిరామ్, 8వ తరగతికి చెందిన వి. కౌషిక్, పి.రక్షత్, 7వ తరగతికి చెందిన బి విశాంత్ జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర జట్టును ప్ర థమ స్థానంలో నిలపటం పాఠశాలకు, వరంగల్ జిల్లాకు గర్వకారణం అని అయన అన్నారు. విద్యార్థుల ను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చదువుతో పాటు క్రీడల్లో కూడ పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రత్యేక ప్రణాళికలు రుచిస్తున్నామని మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**జాతీయ జట్టులో చోటు దక్కే అవకాశం**

మార్చి నెలలో అండర్ 17 భారత జట్టు శ్రీలంక జట్టులో పర్యటించనుంది. ఈ పర్యటన సందర్భంగా రెండు రోజుల్లో భారత జట్టును ప్రకటించనున్నారు. జాతీయ స్థాయిలో రాణించిన బిర్లా విద్యార్థుల్లో రక్షత్, విశాంత్ లకు భారత జట్టులో చోటు లభించే అవకాశం ఉందని అయన అన్నారు.




## సీపీఐ శతాబ్ది సభ పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 6 వాయిస్ టుడే : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వందలాదిగా తొర్రూరు ప్రాంతం నుంచి కదలి రావాలని మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు .ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదంతొక్కపోతున్నామని హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వందలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, కే వీరన్న, ఎన్ వెంకన్న, ఏ బిక్షపతి, సంపత్, బి యాకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముడిసరకు కొరకు టెండర్ల ఆహ్వానం

**టెండర్ గడువు ఈనెల 16వ తేదీ సాయంత్రం ఐదు గంటలు**

కాజీపేట, వాయిస్ టుడే: ప్రభుత్వ ఐటిఐ లలో వివిధ ట్రేడ్లలో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ నిమిత్తం కావలసిన ముడి సరుకును కొనుగోలు చేయుట కొరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అనుభవం మరియు అర్హత కలిగిన రిజిస్టర్డ్ సప్లయర్స్ నుండి విడివిడిగా టెండర్ల ద్వారా సీల్డ్ కవర్ కొటేషన్స్ పిలుచుటకు బడ్జెట్ కొరకు కమిటీ నిర్ణయించడమైనది. ప్రభుత్వ ఐటిఐ వరంగల్ కు 10,42,349 రూపాయలు,ప్రభుత్వ ఐటిఐ హనుమకొండ కు 5,76,000 రూపాయలు,ప్రభుత్వ ఐటిఐ కాజీపేటకు 4,57,348 రూపాయలుగా నిర్ణయించినట్టు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సప్లైదారులు సంబంధిత ఐటిఐ కళాశాలలో ఈనెల 6వ తేదీ నుండి విడివిడిగా 3000 రూపాయల దరఖాస్తు రుసుముతో ప్రిన్సిపాల్ ఐటిఐ పేరున ఐఐ రూపంలో చెల్లించి టెండర్ దరఖాస్తు పొందాలని పేర్కొన్నారు. పూర్తిచేసిన సీల్డ్ టెండర్ దరఖాస్తులను సంబంధిత ఐటిఐ నిర్ణీత జువీణ రుసుమును ఐఐ రూపేనా జతపరుస్తూ ములుగు రోడ్డు నందు ఉన్న వరంగల్ ఐటిఐ లో ఏర్పాటుచేసిన సీల్డ్ టెండర్ బాక్స్ ల నందు ఈనెల 16వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వేయవలెనని కోరారు. పూర్తి వివరాలకు వరంగల్ ప్రభుత్వ ఐటిఐ 8500463778,హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ 9490855355,కాజీపేట ప్రభుత్వ ఐటిఐ 9849389325 నంబర్లకు సంప్రదించాలని వరంగల్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ చందు తెలియజేశారు.

## ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షళన చేయాలి

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు పట్ల సీఎం కు ధన్యవాదాలు**

**శాసనసభలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షళన చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితులపై మాట్లాడారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ అతిపెద్ద నగరమని.. ఇక్కడ విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానంగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలే కాకుండా ఖమ్మం,కరీంనగర్,నల్గొండ జిల్లాలతో పాటు ఛత్తీస్‌గడ్ పేషెంట్లు కూడా వస్తుంటారని తెలిపారు. ఇటీవల సీటీ స్కానింగ్ పరికరం పని చేయకపోతే రోగులను హైదరాబాద్ నిమ్స్ కు తర లించాల్సి వచ్చిందని,అధికారులతో మాట్లాడి ఉపశమనం కల్పించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంజీఎం ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించి మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్వీ,ఏబీవీపీ వంటి సంఘాలు అడ్డు పడుతున్నాయని, 30 విద్యార్థి సంఘాల్లో 28 సంఘాలు ఒప్పుకోగా కేవలం ఈ రెండు సంఘాలు మాత్రమే కేయూ స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై అభ్యంతరం చెప్తున్నాయని అన్నారు. కేజీ టు పీజీ వరకు విద్య కావాలన్న వారే అడ్డుపడుతుండటం విడ్డూరంగా ఉందని నాయిని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## హుజురాబాద్, సిర్సపల్లి డంపింగ్ యార్డ్ సమస్యపై శాసనమండలిలో మాట్లాడిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



హుజురాబాద్ జనవరి 6 (వాయిస్ టుడే): హుజూరాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉన్న సిర్సపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ సమస్యపై మంగళవారం రోజు శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....డంపింగ్ యార్డులో “వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం, క్రోమియం వంటి రసాయనాల వల్ల పెద్దలతో పాటు చిన్న పిల్లలు ప్రమాదకరమైన రోగాల బారినపడే అవకాశం ఉందన్నారు. సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాలు కూడా కాలుష్యానికి గురై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై అవకాశం ఉంది అని, భూగర్భ జలాలు తగ్గి... కాలుష్యం పెరుగుతుంది, పంట పొలాల విలువ పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఈ ప్రతిపాదన ఎలా చేశారో తెలియదు, అక్కడి ప్రజలు, రైతులు, తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు అన్నారు. సిర్సపల్లిలో తలపెట్టిన డంపింగ్ యార్డు ఏర్పాటును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని సభా వేదికగా కోరారు.

# తొర్రూరు గోపా సేవలు అభినందనీయం

**గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామ్మోహన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్**



తొర్రూరు, జనవరి 6 వాయిస్ టుడే : తొర్రూరు గోపా ఆధ్వర్యంలో నిర్వహించే సేవలు అభినందనీయమని, అలాంటి సేవలను విస్తృత పరిచి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గోపా మండల శాఖ ఆధ్వర్యంలో గోపా డివిజన్ అధ్యక్షులు,వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ గౌడ్ మరియు భాగ్యశ్రీ బోర్ వెల్స్ ప్రొప్రేటర్ దేశగాని కుమార్ గౌడ్ ల ఆర్థిక సహకారంతో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపా మండల అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య గౌడ్ అధ్యక్షతన స్థానిక వికాస్ హైస్కూల్ వెలికట్టే లో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తొరూరు మండల గోపా అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్మోహన్ గౌడ్,కుర్ర శ్రీనివాస్ గౌడ్ సంయుక్తంగా మాట్లాడుతూ అణగారిన వెనుకబడిన ప్రజల ఐక్యతకు కృషి చేయాలని,సామాజికంగా అభివృద్ధి దిశలో పయనించే విధంగా ప్రయత్నం చేయాలని,ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షంచారు. క్యాలెండర్ రూపకల్పనకు సహకరించిన రమేష్ గౌడ్,కుమార్ గౌడ్, అతిథులు రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లను గోపా ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నర్సింగం గౌడ్, జనగాం జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్,బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గందసిరి కృష్ణ గౌడ్, కోశాధికారి చిరగాని రమేష్ గౌడ్, గౌడ సహకార పరపర సంఘం అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బాలగాని నర్సయ్య గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్రామ్ నర్సయ్య గౌడ్ కోశాధికారి పనస ప్రవీణ్ గౌడ్, గౌడ ప్రతినిధులు చీకటి అశోక్ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్, రావుల యాదగిరి గౌడ్, అనేపురం వెంకన్న గౌడ్, పెరుమాళ్ళ రమేష్ గౌడ్, పెరుమళ్ళ యాదగిరి గౌడ్,పులి ముత్తిలింగం ,మోడెం సోమ నర్సయ్య గౌడ్, గట్టు కమలాకర్ గౌడ్, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్ కొండం జనార్ధన్ గౌడ్, కుంభం జగన్నాథం గౌడ్, తాళ్లపల్లి నాగయ్య గౌడ్, కుంభం మహేష్ గౌడ్, నగేష్ గౌడ్ రావుల సదానందం గౌడ్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, రావుల శోభన్ బాబు గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వాయిస్ టుడే తెలుగు దినపత్రిక ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్‌కు ఘన సన్మానం చేసిన రిపోర్టర్ తిరుమల్లేష్



మిర్యాలగూడ జనవరి 6 (వాయిస్ టుడే): వాయిస్ టుడే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ కొత్త లక్ష్మణ్ పటేల్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కన్వీనర్ రజనీకాంత్ సంఘానిలను మంగళవారం వాయిస్ టుడే జర్నలిస్ట్ అమరారపు తిరుమలేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపి స్వీట్ తినిపించి శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాయిస్ టుడే పత్రికకు వార్తలు సేకరిస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## సర్పంచ్‌లుగా ఎన్నికైన న్యాయవాదులకు సన్మానం

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముకుందరావు**

తొర్రూరు, జనవరి 6 వాయిస్ టుడే : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా న్యాయవాద వృత్తిలో ఉంటూ సర్పంచిగా గెలుపొందిన నాంచారి మడూర్ సర్పంచ్ బంగారు రమేష్, సంతోష్ కుమార్ ను న్యాయవాదులు మంగళవారం బార్ అసోసియేషన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముకుంద రావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి నుండి ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేసే సర్పంచిగా ఎన్నికైనందున న్యాయవాదులుగా మిమ్మును చూసి ఎంతో గర్వపడుతున్నాం , అదేవిధంగా నీ మీద నమ్మకంతో మిమ్ములను సర్పంచ్ గా ఎన్నుకున్న ప్రజలకు మంచి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాంచారి మడూర్ సర్పంచ్ బంగారు రమేష్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన న్యాయవాద వృత్తిలో ఉంటూ సర్పంచ్ గాఎన్నికైన సందర్భంగా ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకుందరావు , సీనియర్ న్యాయవాదులు ప్రవీణ్ రాజు, వల్లపు మధుసూదన్ , రఘురాం రెడ్డి ఐలోని ,జల్ల భాస్కర్ నాగరాజు, గౌస్, కృపావతి ,విజయ యాగేందర్ కుమార్ ,చంద్రయ్య ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వస్తువుల పంపిణీ

తొర్రూరు, జనవరి 6 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన ప్రతివారం లైన్స్ క్లబ్ సేవల సందర్భంగా తొర్రూరులో రిక్ష కార్మికులకు నిత్యవసర సరుకులు, ఖానాపురంలో పిల్లలకు పండ్లు, నోట్ పుస్తకాలు పరీక్ష ఫ్యాడులు, పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పేదలకు అండగా ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాకు మరిన్ని ఈవీ బస్సులు కేటాయించాలి

**బ్యాటరీ బ్లాస్ట్‌లపై ప్రజల్లో ఉన్న సందేహాలు నివృత్తి చేయాలి**

**ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది**

**మంత్రి పొన్నం కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరిన్ని ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) బస్సులను కేటాయించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం అసెంబ్లీ సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ టూ-వీలర్స్‌లో బ్యాటరీలు బ్లాస్ట్ అవుతూ మరణిస్తున్నారని ప్రజల్లో భయం నెలకొన్నదని.. అలాంటి అపోహలను తొలగిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకుందా? తీసుకుంటే దాని వివరాలను వెల్లడించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వరంగల్ జిల్లాకు 100 ఈవీ ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 7 జనవరి 2026




## వందేళ్లుగా సమాజ,మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

**ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి**

**విద్యావేత్తల సమావేశంలో తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్**

కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): వందేళ్లుగా సమాజ,మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని,ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ అన్నారు. రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల ను పురస్కరించుకొని కరీంనగర్లో విద్యావేత్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి,ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారు.సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చిందని , స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ,సామాజిక పరివర్తన, పర్యావరణం,పౌరవిదుల పట్ల ఆలోచించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో,దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ,మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు.హిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు.హిందుత్వాన్ని మతకోణంలో,రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని,ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి కరీంనగర్ జిల్లా సంఘచాలకులు సిఏ. నిరంజనాచారి,కరీంనగర్ జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ,విద్యావేత్తలు పాల్గొన్నారు.



## అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**గత ప్రభుత్వంలో అంతర్గత రోడ్లను పట్టించుకోలేదు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): నగరంలోగాని గ్రామాలలోగాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మరియు స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులను మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మరియు అదే డివిజన్ లో మరో 11 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు.అదేవిధంగా కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ,ఎట్టెపు వేణు,బత్తిని చంద్రయ్య,బేతి సుధాకర్ రెడ్డి,గౌరయ్యగౌడ్,సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్,హనుమండ్ల వెంకట్ రెడ్డి,విఠల్ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీలలో నూతన నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ




కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు కరీంనగర్ కార్పొరేషన్ కమిటీలలో నూతన నియామకం కోసం ఆశావాహుల నుండి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో పిసిసి ప్రతినిధులు నమిండ్ల శ్రీనివాస్,గౌస్ పాషా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ నెంబర్ పడాల రాహుల్ దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడిన వారు జిల్లా కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీలలో వివిధ పదవుల కోసం ఆశావాహులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని,పార్టీని నమ్ముకుని ఉన్నవారికి పార్టీ కమిటీలలో పదవులు ఇవ్వడంతో పాటు,దేవస్థానాలు,వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను నామినేట్ చేసి అధిష్టానం అందరికీ న్యాయం చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ తాజ్, శ్రావణ్ నాయక్, సిరాజుద్దీన్, ఎస్ ఏ మోసిన్,అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్,సిరిపురం నాగప్రసాద్,ఆశావహులు హాజరయ్యారు.

# దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్

**నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులు**

**సంస్కారంం సైన్స్ంస్పోర్ట్స్ = శిశుమందిర్**

**పాలకుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోంది**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**



కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల (ఖేల్ ఖుద్) ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా? నా స్కూలా?ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాదు.హంగు అర్భాటం కాదు.దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం.మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం.శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ నేతలయ్యారు.శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా.కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు,మార్కులు, ప్యాకేజీలు,ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశుమందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు.ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం. ఇది లాభం కోసమో,ఫలితాల కోసం నడిపే సంస్థ కాదు.ఒక లక్ష్యం కోసం నడిచే సంస్థ. భవిష్యత్తు కోసం పని చేసే సంస్థ.అణువణువూ దేశభక్తిని బోధించే సంస్థ.మార్కులు మనిషిని తయారు చేస్తాయా? ర్యాంకులు విలువలను నేర్పుతాయా? ప్యాకేజీలు దేశభక్తిని పెంచుతాయా? అసలు మన భారతదేశానికి ఎట్లాంటి విద్య కావాలి? మార్కులు, ర్యాంకులే కాదు దేశభక్తిని, సంపూర్ణ మనిషిని నిర్మించే విద్య కావాలి. అది సరస్వతి శిశుమందిర్ లోనే దొరుకుతుంది.ఉదయం ప్రార్థన, వందే మాతరం,భారత మాత చిత్రానికి నమస్కారం వంటి కార్యక్రమాలతో పిల్లల రక్తంలో విలువలను నేర్పుతారు.పిల్లలకు రామాయణం, మహా భారతం గొప్పతనాన్ని, అందులోని విలువలను నేర్పుతారు. గీతా సారాన్ని అర్థమయ్యేలా చెబుతారు.అదే సమయంలో మ్యాథ్స్,సైన్స్, టెక్నాలజీ విద్యను బోధిస్తారు.అందుకే సంస్కారం ం సైన్సం స్పోర్ట్స్ = శిశు మందిర్ విద్య అవుతుంది. సరస్వతి శిశుమందిర్ లో గురువు అంటే జీతం చూసే ఉద్యోగి కాదు, టైమ్ చూసే క్లర్క్ కాదు ఒక సాధకుడు. వీళ్లకు పెద్ద జీతాలు లేవు. పెద్ద పెద్ద వ్యాపార ప్రకటనలు ఉండవు. కానీ పెద్ద బాధ్యత ఉంది. దేశ భవిష్యత్తు భుజాల మీద వేసుకుంటారు. “దేశాన్ని నిర్మించే అసలైన శిల్పులు శిశుమందిర్ గురువులు.“విద్యతో సంపాదన రావచ్చు. కానీ విద్యతో సంస్కారం రాకపోతే ఆ సంపాదన కుటుంబానికి, సమాజానికి భారమే.ఇది గమనించే సరస్వతి శిశుమందిర్ పిల్లలను ఉద్యోగార్థులుగా కాదు,దేశ సేవకులుగా తయారు చేస్తుంది.ఇక్కడి విద్యార్థి తన గురించి మాత్రమే కాదు,సమాజం గురించి ఆలోచిస్తాడు.ఇదే నిజమైన విద్య. సరస్వతి శిశుమందిర్ అంటే ఒక భవనం కాదు, ఒక బ్లాక్ బోర్డు కాదు. ఒక సంకల్పం, ఒక సంస్కార దీపం. భారత మాత సేవ. “సరస్వతి శిశుమందిర్ పిల్లలకు విద్య ఇస్తుంది కాదు.దేశానికి దిశ చూపిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ పాలకులు నిర్వీర్యం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని మోసం చేశారు. గత నాలుగేళ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులను, యాజమాన్యాలను ఇబ్బంది పెడుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామన్నారు.ఆ ఊసే లేదు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.10 వేలు,ఇంటర్ పాసైతే 15 వేలు,డిగ్రీ చేస్తే 25 వేలు,పీజీ చేస్తే లక్ష రూపాయలు ఇస్తామన్నారు. నయాపైసా ఇయ్యలేదు.ఆఖరికి తమ జీవితం మొత్తాన్ని స్కూల్ కు, ప్రభుత్వానికి అంకితం చేసిన రిటైర్డ్ టీచర్లు,ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇవ్వాలని అడిగిన పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని అరెస్ట్ చేసి ఇబ్బంది పెడుతుంది. ప్రభుత్వం మీద ఆధారపడకుండా విద్యను బోధిస్తున్న సంస్థ శిశు మందిర్.నేను ఈ స్కూల్ లోనే చదువుకుని ఇంత వాడినయ్యానని కాలర్ ఎగరేసి చెప్పగలను.విద్య, సభ్యత, సంస్కారం,దేశభక్తి కూడా ఇక్కడే నేర్చుకున్నా.ధర్మ రక్షణ కోసం ఒక లక్ష్యన్ని ఏర్పరచుకుని ముందుకు వెళుతున్న.శిశు మందిర్ విద్యార్థులంతా ఒక లక్ష్యన్ని నిర్దేశించుకుని కష్టపడి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరుతున్నా. శిశు మందిర్ లను ఆదరించండి. ప్రోత్సహించండి అన్నారు.

## పటేల్ క్రికెట్ లీగ్ సీజన్-3 పోస్టర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , యూత్ ఫోర్స్, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షలు కొత్త లక్ష్మణ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ఉ3 పోస్టర్ను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మున్నూరు కాపు పటేల్ యువతను ఒక వేదికపైకి తీసుకువచ్చేలా పటేల్ క్రికెట్ లీగ్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 9 నుంచి 11, 2026 వరకు వేములవాడలో నిర్వహించనున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ తెలిపారు. ఫైనల్ మ్యాచ్ జనవరి 11న జరగనుంది. పటేల్ క్రికెట్ లీగ్కు గత సీజన్లలో మంచి స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.సీజన్ఉ1 (2024)లో జగిత్యాల జట్టు విజేతగా నిలవగా,సీజన్ఉ2 (2025)లో కర్ణాటక రాయచూర్ జట్టు టైటిల్ సాధించిందని గుర్తు చేశారు. సీజన్ఉ3లో మరింత ఉత్సాహంగా, విస్తృత స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 6302970621, 94915 55446 నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ఉపాధ్యక్షులు బండి రఘు, సహాయ కార్యదర్శఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ రాచమల్ల సుగుణాకర్ పటేల్,గాండ్ల శేఖర్, పాల్గొన్నారు.




## వివేకానంద డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

కరీంనగర్,జనవరి 06(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ సౌజన్యంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినులు తప్పకుండా రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. వాహనాలను నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగే ఉండి హెల్మెట్ ధరించాలని సూచించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరీంనగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లా ఖాన్ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని,మీపై కుటుంబం ఆధారపడి ఉంటుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత చర్యలు పాటించాలని,వాహనాలను నడుపుతున్నప్పుడు తగిన పత్రాలను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని తెలియజేస్తూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ముఖ్యమని సూచించారు.ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గణేష్,లీగల్ అడ్వైజర్ టి. మహేష్ విద్యార్థులను మోటార్ వాహనాల చట్టం మరియు రోడ్డు భద్రతపై అవగాహన పరిచారు.అనంతరం కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.గోపి కృష్ణ విద్యార్థి విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏసిఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్,బి. రామేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.గోపి కృష్ణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు బి. మహేష్,ఎన్. శ్రీనివాస్,అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు

కరీంనగర్ రూరల్,జనవరి 06 (వాయిస్ టుడే):కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో బస్టాండ్ కమాన్ యాదవ వాడలో మంచినీటికి ఇబ్బంది పడుతున్న సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి తెలుపగానే వెంటనే స్పందించి బోర్ మంజూరు చేసిన బోర్ కు మోటార్ బిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి,మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, ఎలగందుల మాజీ ఉపసర్పంచ్ బోనాల నరేష్,బోనాల అంజయ్య, జంగిలి రాజు,గడ్డి శేఖర్, జంగిలి రవి,గుండా సిద్దు,మిట్ట వంశి, రమేష్ పాల్గొన్నారు.



# భారీ వర్షాల నష్టాన్ని పట్టించుకోని ప్రభుత్వం

## తెగిపోయిన నాల్స్‌కు మరమ్మత్తులు లేక రైతన్నల అవస్థలు

### మంత్రి తీరుపై సిపిఐ నాయకుల ధ్వజం



చిగురుమామిడి, జనవరి 6 (వాయిస్ టుడే): గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి, రేకొండ, బొమ్మనపల్లి తదితర గ్రామాల్లో పలుచోట్ల నాల్స్ పూర్తిగా తెగిపోగా, రైతులకు భారీ నష్టం జరిగినా ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకునే నాథుడే లేకపోవడం దారుణమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాలతో దెబ్బతిన్న నాల్స్‌ను అక్కడి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మరెడ్డి, రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి అందే స్వామిలు మాట్లాడుతూ సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నార్లు పోసుకొని పంటలు ముదిరిపోతున్నప్పటికీ ఇప్పటివరకు కాలువల ద్వారా నీటిని విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. సాగునీటితో కళకళలాడాల్సిన కాలువలు నీరు లేక ఎడారిలా మారాయని పేర్కొన్నారు. వెంటనే తెగిపోయిన కాలువలకు మరమ్మత్తులు చేపట్టి సాగునీరు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలోనే కాలువల పరిస్థితి ఇలా ఉంటే రైతులు పంటలు ఎలా పండించాలన్న ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పాలని సిపిఐ నాయకులు నిలదీశారు. భారీ వర్షాలకు రైతులు నష్టపోయి మూడు నెలలు గడిచినా ఇప్పటివరకు సమస్యలపై స్పందించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు నాల్స్ మరమ్మతుల కోసం తట్టెడు మట్టికూడా తీయలేదని మండిపడ్డారు. హైదరాబాద్‌కు మంత్రి ఇన్‌చార్జిగా ఉండటంతో ఇక్కడి అధికారులు రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం బావుల్లో ఉన్న నీటితోనే రైతులు పొలాలు దున్ని నాట్లు వేస్తున్నారని, మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలా జరిగితే రైతులు మరోసారి తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ విషయాన్ని మంత్రిగారు గుర్తించి వెంటనే కాలువలకు మరమ్మత్తులు చేపట్టి సాగునీరు అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పైడిపల్లి వెంకటేష్ గౌడ్, సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, సిపిఐ మండల నాయకులు మావురపు రాజు, గందె కొమురయ్య, మహంకాళి రాములు, రైతులు పీచు అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విలాసాగర్ లో సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) జనవరి 6 : బోయినపల్లి మండలం విలాసాగర్ హైస్కూల్లో సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో అల్ఫోర్స్ అదినేత నరేందర్ రెడ్డి సహకారం తో ముగ్గుల పోటీలు గణాంగ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను తెలుగు సంస్కృతి ఉట్టి పడేలా ముగ్గులు వేశారు.దాదాపు 50 మంది మహిళలు పాల్గొని ముగ్గులను వేశారు.ఇందులో ప్రథమ,ద్వీతీయ,తృతీయ బహుమతులను అందజేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ను ఉపసర్పంచ్ సుజాత ను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల బలోపేతానికి గ్రామ ప్రజలు సహకరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సుంక పాక చక్రవర్తి, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## చైనా మాంజా వాడితే కఠిన చర్యలు

### వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి



వీణవంక జనవరి 6 (వాయిస్ టుడే): వీణవంక మండల పరిధిలో చైనా మంజా (నైలాన్ దారాలు) వినియోగం పూర్తిగా నిషేధమని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. పండగల సందర్భంగా గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో చైనా మంజా కారణంగా ప్రాణనష్టం కూడా సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. పండగల ఆనందం కోసం ఇతరుల కుటుంబాల్లో విషాదం నింపేలా ప్రవర్తించకూడదని ప్రజలకు సూచించారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగంలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా ఈ విషయంలో జాగ్రత్తగా పర్యవేక్షంచాలని సూచించారు. ప్రజలు సహజమైన పత్తి దారంతో తయారైన మంజాను మాత్రమే వినియోగించి, సురక్షతంగా పండగలను జరుపుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. పోలీస్ శాఖకు సహకరించి, ఏమైనా చైనా మంజా విక్రయాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్,స్టేషన్ రైటర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 6: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓ లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లు,రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు.ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఇల్లందు ఇన్స్పెక్టర్ సురేష్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఫింగర్ ప్రింట్స్ సీఐ అశోక్,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి




జమ్మికుంట జనవరి 6 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లెలో గత మూప్పై సంవత్సరాలుగా పెద్దమ్మల కులస్థులు బిక్షటన చేసుకుంటూ కరెంట్ సబ్ స్టేషన్ పక్కన గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, మూలుగుతున్న నక్క పై తాటిపండు పడ్డట్టు, సబ్ స్టేషన్ అధికారులు గుడిసెలు ఖాళీ చేయాలని రోజు వేధిస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు దృష్టికి తీసుకురాగా గుడిసెల్లో నివసించే నిరుపేదలతో కలిసి సబ్ స్టేషన్ ముట్టడి నిర్వహించారు. ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా వీరి బతుకులు మారడం లేదని, వానాకాలంలో తడుస్తూ, ఎండలకు ఎండుతూ, చలికి వణుకుతూ, దోమలు కుట్టి వివిధ రోగాల బారినపడుతున్న నాయకులకు కనపడటం లేదని ప్రశ్నించారు, అయిన ఇలాంటి పేదల పైన గత కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిరుపేదలను మోసం చేసిందని, కట్టిన ఇళ్ళను కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అడ్డగోలుగా హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలుగా మోసం చేస్తుందని, ఇప్పటికైనా ఇలాంటి నిరుపేదలకు ధర్మారం లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఓట్లు రాగానే నిరుపేదలకు ఆశ చూపి ఓట్లు వేసుకోవాలని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల కిందట డబుల్ బెడ్ రూమ్ అర్హుల జాబితా ప్రకటన చేసి, ఇప్పుడు కుల ధృవీకరణ పత్రాలు కావాలని కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు, మున్సిపల్ ఎన్నికలు రాకముందే నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేయాలని, లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో నిరుపేదలను ఇళ్ళలో ఉంచుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి రాజేష్, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, ఇల్లందుల శ్రీనివాస్, విజిగిరి రవి, ఆవాంచ వెంకటేష్, ఎమనగండ్ల రామస్వామి, పోలు వెంకటేష్, నెల్లి రాజు, నాగపూరి విజయ్, గుర్రం పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన ఆరోగ్య క్యాంపు

### బీసీ సంఘం నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్

వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జనవరి 1 నుండి 6 వరకు నిర్వహించిన ఉచిత ఆరోగ్య క్యాంప్ మంగళవారం విజయవంతంగా ముగిసినట్లు కొండ దేవయ్య, పొలాస నరేందర్ తెలిపారు. డాక్టర్లు టీహెచ్. ముకేష్ చౌదరి, గురుప్రీత్ సింగ్, చోరాలు అక్యుప్రెషర్, సుజోక్, వైబ్రేషన్ థెరపీ ద్వారా ఉచితంగా చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. మోకాలి నొప్పులు, ఉభకాయం, రక్తపోటు, మధుమేహం, గ్యాస్ - మలబద్ధకం, గర్భాశయ నొప్పి, వెన్ను, కీళ్ళ నొప్పులు, దీర్ఘకాలిక తలనొప్పి, సయాటికా, కంటి, ముక్కు, గొంతు, చెవి సమస్యలు, ఎత్తు పెరగడం, పక్షవాతం, ఫైల్స్ - మలవ్యాధి, డిప్రెషన్, మానసిక ఒత్తిడి, చేతుల్లో, పాదాల్లో తిమ్మిరి - జలదరింపు వంటి వ్యాధుల చికిత్స అందించడం జరిగిందన్నారు. ఆరోగ్య క్యాంపులో చాల మంది పాల్గొని, సద్వినియోగ పరుచుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా చికిత్స అందించిన వైద్యులకు నిర్వాహకులు కొండ దేవయ్య, పొలాస నరేందర్, కూరగాయల కొమురయ్య, మారం కుమార్, ఇళ్ళందుల వెంకటేష్ తదితరులు శాలువాతో సన్మానించి, రాజన్న చిత్రపటాన్ని బహూకరించారు.

ఈ కార్యక్రమంలో నామాల పోశెట్టి, ఉయ్యాల భూమయ్య, అయిలవేని నర్సయ్య, కొండ కనుకయ్య, ఏట్టెం సాయికృష్ణ, అయిలవేని రాజు, చింతల రామస్వామి గౌడ్, దుంపట పెల్లి రాజేశం, తిరుపతి, పొత్తూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్య తీర్చిన సర్పంచ్ శ్రీనివాస్

బోయినపల్లి జనవరి వాయిస్ టుడే ప్రతినిధి 6: బోయినపల్లి మండలం తడగొండ గ్రామం లో గత కొన్ని రోజులుగా త్రాగు నీటి బావి మోటార్ చెడిపోయి తాగునీటి సమస్య ఉండడం తో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ తడగొండ గ్రామ గాజుల బావి మోటార్ పాడైపోయినా విషయం తెలుకుకొని ఊరి ప్రజలు నీటితో ఇబ్బందులు పడకూడదు అని కొత్త మోటార్ తీసుకువచ్చి మోటార్ ను బిగించి గ్రామస్థులకు నీటి సమస్య తీర్చారు.



## పాఠశాల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలి

### సర్పంచ్ ఏనుగుల కనుకయ్య

బోయినపల్లి జనవరి 6 , వాయిస్ టుడే ప్రతినిధి : విలాసాగర్ లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ ఏనుగుల కనకయ్య కోరారు. మంగళవారం విలాసాగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఉపసర్పంచ్ సుజాత వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య బోధన అందిస్తున్నామని విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలని కోరగా సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నారని గ్రామస్తులు అందరు సహకరించి ప్రైవేట్ పాఠశాలల వరకు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య అందుతుందని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో 200 పైగా విద్యార్థులను చేర్పించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సుంక పాక చక్రవర్తి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి చేయూత

### రూ.15 వేల విలువైన ప్రింటర్ అందజేత అవినాష్ గౌడ్‌ను అభినందించిన గ్రామస్తులు

చిగురుమామిడి, జనవరి 6 (వాయిస్ టుడే): తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలను మరువకుండా, విద్యార్థుల అవసరాలను గుర్తించి రూ.15 వేల విలువైన ప్రింటర్‌ను అందజేసిన పూర్వ విద్యార్థి క్యర్ల అవినాష్ గౌడ్ సేవాభావం అభినందనీయమని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు కొనియాడారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రింటర్ అవసరం ఉందని తెలుసుకున్న అవినాష్ గౌడ్ వెంటనే స్పందించి, మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరాంకు అందరి సమక్షంలో ప్రింటర్‌ను అందజేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడాలనే సంకల్పంతో పాఠశాల అవసరాలను గుర్తించి సహాయాన్ని అందించిన అవినాష్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అవినాష్ గౌడ్ ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా అవినాష్ గౌడ్ తల్లిదండ్రులు క్యర్ల సమ్మయ్య- శోభలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ అవినాష్ గౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యుడు పెసరి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీగా కరీంనగర్ జిల్లా వాసి అలివేలి రాజు



కరీంనగర్, జనవరి 06(వాయిస్ టుడే) అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)44వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యవర్గంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల నివాసి,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అలివేలి రాజుని స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామన్నారు.తనకు స్టేట్ జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు రాజు ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 7 జనవరి 2026



## సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పెన్ టెక్స్ రోవర్స్ పరికరాలు ప్రారంభం.**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 06: అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాల తో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష భూసర్వే కార్యక్రమం కింద పట్టణంలోని అన్ని గృహ, ఇతర అన్ని వివరాలను పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు నమోదు అవుతాయని వెల్లడించారు. దీంతో ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు ఈ పరికరం ద్వారా సర్వే చేస్తారని, ఆ వివరాలు శాటిలైట్ లో నమోదు అయి, కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్స్ వెంకటాచారి, వెంకటరత్నం, ఐదుగురు సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలపై కంపెనీ బాధ్యుడు మూర్తి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చైనా మంజా పై ఉక్కుపాదం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ డి జానకి




మహబూబ్ నగర్ జిల్లా జనవరి 6 (వాయిస్ టుడే): పాలమూరు పరిధిలో చైనా మంజా నైలాన్ సింథటిక్ దారాలు ను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడమే కాకుండా, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉన్నట్లు పేర్కొన్నారు. చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు ఈ ప్రమాదాల నివారణ కోసమే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని వివరించారు. చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం చేసిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టంఉ1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను పూర్తిగా దూరంగా ఉంచి, సాధారణ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ఉ100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ఐపీఎస్ తెలిపారు.

## కుక్కడం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు

మాడుగులపల్లి జనవరి 6(వాయిస్ టుడే) మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం చింతలగూడెం గ్రామాలలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు మరియు 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు ,అదే విదంగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, వార్డ్ మెంబర్ ఆవుల వెంకన్న , ప్రాథమిక సహకార గొర్రెల సంఘం అధ్యక్షులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్,నల్గొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయసంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి,మాడుగులపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ తులసి,జె వి వో శ్రీలత, గోపాలమిత్ర సూపర్ వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రులు నరేందర్. సందీప్, శ్రీనివాస్ ,ఆఫీస్ సిబ్బంది జయమ్మ, రాకేష్, వినోద్,కుక్కడం గ్రామ రైతులు మునగాల సైదిరెడ్డి చింతలగూడెం రైతులు శ్రీకాంత్ రెడ్డి, శివ ,తదితరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దీర్ఘకాలంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్‌ను రాజకీయ దురుద్దేశంతో తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు



మాడుగులపల్లి జనవరి 6 (వాయిస్ టుడే) : మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామ పంచాయతీలో గత 30 సంవత్సరాలుగా ఎంపీడబ్ల్యు వర్కర్ గా పనిచేస్తున్న దాసరి నర్సయ్య ను ఎలాంటి కారణం లేకుండా రాజకీయ కోణంలో వారికి గత 14 నెలలుగా జీతం ఇవ్వక పోగా నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ విధుల నుంచి తొలగించి తీర్మానం చేయడం జరిగింది. అందుకు నిరసనగా గ్రామస్తులు దాసరి నర్సయ్య కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వారు పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నారని రాజకీయ దురుద్దేశంతో మంగళవారం నూతనంగా ఏర్పడిన పాలకవర్గం నరసయ్యను తొలగించడం పట్ల వారి కుటుంబానికి తీరని అన్యాయం చేయడం జరిగిందని తీవ్ర అసంతృప్తి వెల్లడించారు. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు ,మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు,ప్రస్తుత వార్డ్ మెంబర్లు కేసానీ పూర్ణయ్య, పొనుగోటి అరుణ, నాంపల్లి సరిత ,చిట్యాల విమలమ్మ మరియు నాంపల్లి జగన్ , కేసాని రంగారావు,చింతకాయల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి25 నుండి28 వరకు హైదరాబాద్‌లో జరిగే ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

## ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి వెల్లడి



సూర్యాపేట: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి28 వరకు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటింటికి తిరిగి మహాసభల విజయవంతంకై విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఐద్వా ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, 2026 జనవరి 25న హైదరాబాద్ మహానగరంలో ని ఎన్టీఆర్ గార్డెన్స్ లో లక్షలాదిమందితో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభ విజయవంతానికి మహిళలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాటు హైదరాబాదులో జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళల హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్, గృహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా ఐద్వా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి దానిని నిలవరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటిత పరిచి స్నేహ ఇంటివారుల సంక్షమ సంఘం ఏర్పాటు చేసిందన్నారు. కనీస వేతన చట్టం, పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతిష్ట తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను పోరాడి అనేక హక్కులు సాధించిందన్నారు. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం, నిత్యవసర ధరలు వంటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 సంవత్సరాల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై, యువతులపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి అన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన, జమ్మూ కాశ్మీర్ లో కతువా ఘటన, మణిపూర్లో రావణ కాస్తంలో జరుగుతున్న హింస బిజెపి పరిపాలనకు నిదర్శనంగా ఉందన్నారు. 2026, జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )14వ జాతీయ మహాసభలు ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది మహిళా ఉద్యమప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ మహాసభల కు ముఖ్యఅతిథిగా ఐద్వా జాతీయ నాయకురాలు బృందాకరత్, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీమతి టీచర్, మరియం దావలె, ఐద్వా జాతీయ నాయకురాలు ఎస్ పుణ్యవతి, సుధా సుందర రామన్ తో పాటు అనేకమంది కాకలు తీరిన మహిళ ఉద్యమ నాయకురాలుహాజరవుతున్నారని అన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ రాష్ట్రంలో ని హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా మహాసభల విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్ లు, సదస్సులు, చర్చ గోస్టులు, ఫోటో ఎగ్జిబిషన్, కళాజాతాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభల విజయవంతానికి ప్రజలంతా హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం, మనువాదాన్ని తిప్పి కొడదాం, మహిళల హక్కుల కోసం ముందుకు సాగుతాం అనే నినాదంతో మహాసభలుజరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, జిల్లా నాయకురాలు పిండిగానాగమణి, కవిత, శైలజ పాల్గొన్నారు.




## చిన్నారిని దీవించిన మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం నేతల

కోదాడ ,జనవరి 6(వాయిస్ టుడే ప్రతినిధి) మున్నూరు కాపు ముద్దుబిడ్డ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కందికొండ శ్రీనివాస్ నీరజ ల,మనవడు దాక్షత్ పటేల్ ,పుట్టినరోజు వేడుకలు కోదాడ వేమూరి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంఏ కన్వీనర్ సంఘానీ రజినీకాంత్, రామ సానిశ్రీనివాస్ , వాసాల వెంకటేశ్వర్లు, గుమ్మడి వెల్లి సతీష్ కుమార్ ,మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ , రాష్ట్ర నాయకులు దాదె వెంకట్, ఏనుగుల వీరాంజనేయులు , ఏసయ్య, రామిశెట్టి రామయ్య , మట్టా పుల్లయ్య తదితరులు చిన్నారిని దీవించారు.




## ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

వేములపల్లి జనవరి 6 (వాయిస్ టుడే): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియా అందజేయాలని బిజెపి వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ హేమలత, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ కు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా యూరియా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు గురి అవుతున్నారని ఎప్పుడూ లేని విధంగా యూరియా కొరత తీవ్రంగా గత రెండు సంవత్సరాల నుంచి ఏర్పడిందని ప్రభుత్వం ముందు చూపు లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమానంగా యూరియా పంపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూరియా పక్కదారి పడుతుందని నూతనంగా తీసుకొచ్చిన ఆన్లైన్ విధానం వల్ల కౌలు రైతులు, పట్టా భూమి లేని రైతులు, నిరక్షరాసులు, మహిళా రైతులు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే ఆన్లైన్ విధానం తొలగించి పాత విధానం ప్రకారం రైతులకు ఎటువంటి అక్రమాలకు జరగకుండా మండలంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలకు ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజీ సత్యనారాయణ యాదవ్ పెదమాం వెంకన్న, బిజెపి వార్డు సభ్యులు పగిడిపల్లి సోమయ్య, బిజెపి సీనియర్ నాయకులు బొల్లెద్దు లవయ్య, మండల పార్టీ నాయకులు ఈట మహేష్, పెదమాం వెంకటేశ్వర్లు, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, నిమ్మనగోటి మహేష్,సతీష్, శివ, రమేష్ ను పాల్గొన్నారు.

## నేడు ప్రెస్ క్లబ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన,యువత చైతన్యం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమం నకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

## ట్రాన్స్ లొకేషన్ పద్ధతిలో చెట్లకు పునర్జీవం సుంకిసాల సత్తయ్య సేవలు అభినందనీయం

**గంగా దేవి పార్క్‌ను సందర్శించిన విద్యార్థులు**



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోనే గల వాగు ఒడ్డున ఉన్న శ్రీ గంగమ్మ గుడి పార్కుకు పిక్‌నిక్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న చెట్లపై విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపాధ్యాయులు పర్యావరణ అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా, ట్రాన్స్ లొకేషన్ పద్ధతి ద్వారా అంటే ఎక్కడో ఒకచోట ఉన్న పెద్ద చెట్లను జాగ్రత్తగా తీసి, మరోచోట తిరిగి నాటి పెంచే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విధానం వల్ల చెట్లు నశించకుండా కాపాడబడటమే కాకుండా, కొత్త ప్రదేశంలో తిరిగి జీవం పొంది పెరుగుతాయని తెలియజేశారు. ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ఉపాధ్యాయులు సందేశం ఇచ్చారు. ట్రాన్స్ లొకేషన్ ద్వారా పార్క్ ను ఏర్పాటు చేయడం లో జాతీయవాది, ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రేమికుడు సుంకిశాల సత్తయ్య కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపాధ్యాయులు పాల్గొని పంచమహావృక్షల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ము ఆదిరెడ్డి, వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, రమేష్ రెడ్డి, జీయావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో దుస్సా జనార్ధన్ ఎన్నికల ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 6: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, భద్రాచలం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, దేవదానం ఆధ్వర్యంలో తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ గా పోటీ చేస్తున్న దుస్సా జనార్దన్ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ తెలంగాణ బార్ అసోసియేషన్ మెంబర్ గా ఐ ఏ ఎల్ తరుపున ప్రస్తుతం పోటీ చేస్తున్న దుస్సా జనార్దన్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై మాట్లాడుతూ న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను కోరారు. దుస్సా తో పాటుగా ఐఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కరరావు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాగా మాధవరావు, ఉపాధ్యక్షులు గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, గౌరీ శంకర్ ,కూరపాటి అశోక్, ఏక స్వామి, ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు ఉప్పు శెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లు వాహనాలు నడపటం నేరం

## అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా




హుజూర్ నగర్ జనవరి 6 ( వాయిస్ టుడే ప్రతినిధి): మైనార్టీ తీరని బాల బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టంలో పొందుపరిచిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవటం, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం కూడా చట్ట ప్రకారం నేరమన్నారు. అట్టి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల వల్ల కుటుంబాలు అగాధం లోకి నెట్టబడుతున్నాయనీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్ నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, హెడ్ కానిస్టేబుల్ రాములు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పూసాలలో విద్యుత్ శాఖ ప్రజాబాట

### సమస్యలకు సత్వర పరిష్కారం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి-06 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాలలో విద్యుత్ శాఖ ప్రజాభాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇప్పటివరకు పూసాల గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను గుర్తించి పన్నెండు లక్షల వ్యయంతో, నాలుగు సింగల్ ఫేస్ ఇరవై ఐదు కేవీఎ ట్రాన్స్ఫార్మర్స్ పెట్టడం జరిగింది. వేసవికాలంలో ఎలాంటి లో వోల్టేజ్ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరిగింది

విద్యుత్ శాఖకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వేగోళం అబ్బయ్య గౌడ్, సుల్తానాబాద్ ఏఈ, కిషోర్, శంకరయ్య ఫోర్ మెన్, సుధాకర్ లైన్ ఇన్స్పెక్టర్, ఈ దయ అసిస్టెంట్ లైన్మెన్ , భూత గడ్డ, వెంకటయ్య, నాగరాజు, పూసాల సాంబమూర్తి, పూసాల రాజేష్, శ్రీనివాస్, వార్డ్ ప్రజలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జనవరి-06 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బషీరుద్దీన్, సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపైసంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మండలం లోనీ నీరుకుల్ల గ్రామంలో ఈ నెల ఇరవై ఎనిమిదవ తేదీ నుండి జరిగే దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేయడం జరిగింది. జాతరకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, పారిశుధ్యత, రహదారి, పార్కింగ్, నిరంతర విద్యుత్ సౌకర్యం, మెడికల్ టీమ్, పోలీస్ భద్రత ఇతర సౌకర్యాల పై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లోఎంపీడీవో దివ్యదర్శనరావు,ఎస్సై చంద్రకుమార్, నీరుకుల్ల దేవాలయ ఈఓ, దేవాదాయ ఇన్స్పెక్టర్ , ఎక్సైజ్ ఎస్సై,చిరంజీవి,ఎన్పిడీసీఎల్, ఏఈ, ఏఈ పిఆర్, ఏఈ, ఆర్ మెడికల్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవా నాథ్ జీయర్ స్వామి చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జనవరి.6: ప్రత్యేక ఆహ్వానం మేరకు మురళి జ్యువెలర్స్ బెజ్జారపు మురళి గృహాన్ని అలాగే జ్యువెలర్స్ షాప్ ని తన పాదస్పర్శతో పావనం చేసిన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవా నాథ్ జీయర్ స్వామి..జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు లోగల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగు కుంకుమ పూజ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ దేవా నాథ్ జీయర్ స్వామి మీ ప్రత్యేక ఆహ్వానం మేరకు మురళీ జువెలర్స్ అధినేత బెజ్జారపు మురళి గృహాన్ని మరియు జువెలర్స్ షాపును సందర్శించి శుభ ఆశీస్సులు అందించారు.


దేవా నాథ్ జీయర్ స్వామి స్వహస్తాలతో మురళి గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్ జ్యువెలర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజి చేతుల మీదుగా చరణాల స్పర్శ తగిలిన కండువాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బెజరపు మురళి జ్యువెలర్స్ కుటుంబ సభ్యులు వర్కర్స్ వివిధ జ్యువలరీ యజమానులు మరియు వెల్లుల్ల సర్పంచ్ గూడూరి తిరుపతి, పట్టణ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



## కామినేని నార్కట్ పల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబి రం

వేములపల్లి జనవరి 6 (వాయిస్ టుడే ): నార్కెట్పల్లికి చెందిన కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వేములపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు బుధవారం ఉదయం 10 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ పంచాయతీ కార్యదర్శి గజకంటి శ్రవణ్ కుమార్ కామినేని హాస్పిటల్ మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు బిపి షుగర్ మోకాళ్ళ నొప్పులు కీళ్ల నొప్పులు కంటిచూపు సమస్యలు, హేర్నియ, డయాల సిస్ హైడ్రో?సిల్, దగ్గు దమ్ము, గర్భ సంచి ఆపరేషన్., తెల్ల మైల. చిన్నపిల్లల సమస్యలు గుండె సంబంధిత వ్యాధులు,తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అత్యవసరమైతే వారిని నార్కట్ పల్లి ఆసుపత్రికి తీస్కుల్లి ఉచితంగా శస్త్ర శికిత్సలు చేయడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## కల్కి అవతారంలో రామయ్య దర్శనం




భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు అందుకున్న దేవదేవుడికి రాజవీధిలోని విశ్రాంతి మండపంలో రాత్రిపూట రాపత్తు సేవ నిర్వహించారు. కల్కి రూపంలో స్వామి దర్శనమివ్వటంతో భక్తులు పరమానంద భరితులయ్యారు. భజనలు చేసి, కోలాటాలాడి సంబరాలు చేసుకున్నారు. కలియుగం చివరిలో పాప పంకిలమైన భూమిపై దుష్టులను శిక్షించి ధర్మాన్ని రక్షించేందుకు శ్రీమన్నారాయణుడు ఈ అవతారం దాల్చుతాడని స్థానాచార్యులు స్థలసాయి చేసిన ప్రవచనం ఓలలాడించింది. ఈ రూపంలో ఉన్న మూర్తిని దర్శిస్తే పుణ్యం ప్రాప్తిస్తుందని ప్రవ చించారు. దొంగలదోపు ఉత్సవం భక్తులను తన్మయులను చేసింది. ఆలయంలోని ఒక ఉద్యోగితో వేషం వేయించి దొంగతనం జరిగినట్లుగా నటించారు. ఆ తర్వాత ఇతన్ని పట్టుకున్నట్లు చేశారు.



## మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎముకలు మరియు కీళ్ల వైద్య శిబిరం

హుజూర్ నగర్ జనవరి 6 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని గాంధీ హాస్పిటల్ నందు మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎముకలు మరియు కీళ్ల వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఉదయం11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో హుజూర్ నగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. కే. సతీష్ కుమార్ పాల్గొని, రోగులకు క్షణ్ణంగా పరీక్షలు నిర్వహించారు. మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ మరియు భుజాల నొప్పులు, ఆర్థరైటిస్, మరియు వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సలహాలు మరియు చికిత్స సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎముకల ఆరోగ్యంపై మరియు నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డా. సతీష్ కుమార్ మాట్లాడుతూ, "ప్రారంభ దశలోనే ఎముకల సమస్యలను గుర్తిస్తే శస్త్రచికిత్స లేకుండా మందులు, వ్యాయామంతో నయం చేయవచ్చు. ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు.



## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

మిర్యాలగూడ జనవరి 6 (వాయిస్ టుడే): యూరియా సరఫరా లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామం సమీపంలోని గోదాములలోని యూరియాను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, అక్రమాలకు పాల్పడిన అధికారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం యాప్ ద్వారా యూరియా అందజేస్తుండగా రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియా అందజేయడం ప్రభుత్వ లక్ష్యమని సూచించారు. అధికారులు సకాలంలో రైతులకు యూరియా అందించి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వ్యవసాయ అధికారులు సైదా నాయక్, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ గోడౌన్ అధికారులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ఉంటేనే పెట్రోల్..!

**నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నేటి నుంచి నో హెల్మెట్ఉ నో పెట్రోల్ అమలు**

**ఇప్పటికే అన్ని బంకులకు అదేశాలు జారీ**




నల్గొండ జనవరి 6 (వాయిస్ టుడే): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, నేటి నుంచి (బుధవారం) నల్గొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ నో పెట్రోల్ ' నిబంధనను అమలు చేయనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇచ్చారని చెప్పారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, అందరూ చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.



## ప్రజాబాట కార్యక్రమం

### మంచరామి గ్రామంలో సమస్యల గుర్తింపు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-06 వాయిస్ టుడే: నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలో పర్యటించిన విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మ, ఉప సర్పంచ్ ఎగుర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.అలాగే ఏఈ దామోదర్ , లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మనారాయణ, లైన్ మెన్ కుమారస్వామి, జూనియర్ లైన్మెన్లు విద్యుత్ సిబ్బంది గ్రామంలో పర్యటించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను గుర్తించిన అధికారులు, వాటిని గ్రామ పాలకవర్గ సహకారంతో త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.